మాజీ ప్రధాని వాజ్‌పేయికి నివాళి

మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి సందర్భంగా జాంబాగ్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్ నేతృత్వంలో కోఠిలోని ఈఎన్‌టీ దవాఖాన ఆవరణలో రోగులకు ఆర్ఎంఓ, సిబ్బందితో కలిసి పండ్లు పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, అమర్‌సింగ్, మయూర్, కాజల్ కుష్వా ప్రవీణ్ బాబు రఘు కాంబ్లే రామకృష్ణ, జనార్దన్, సందీప్, అజ్జు భాయ్, హరి నాథ్ పాల్గొన్నారు. నాంపల్లిలోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి బీజేపీ నాయకులు డి. గోపాల్‌జీ, ఉమాశంకర్, ప్రాచీ జైన్, సూర్యరావు పూలమాల వేసి నివాళులర్పించారు. **- అబిడ్స్, డిసెంబర్ 25**

వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో కవి సమ్మేళన్ నిర్వహించారు. జియాగూడ కార్పొరేటర్ బోయిని దర్శన్, బీజేపీ నాయకులు సి. అశోక్ కుమార్ యాదవ్, భగవంత్ రావు, విరించి దవాఖాన ఛైర్‌పర్సన్ కొంపెల్ల మాధవీలత, దేవర శ్రీనివాస్, బోడి అన్నూ యాదవ్, మాణిక్ ప్రభు, రాజేందర్ డిగాన్ పాల్గొన్నారు. **- కార్వాన్, డిసెంబర్ 25**

డోర్‌బస్తీలో మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కార్వాన్ నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి ఠాకూర్ అమర్‌సింగ్ నివాళులర్పించారు. శివయాదవ్, సుభాష్ వాగ్మరే, ప్రేమ్‌కుమార్, ముచ్చితల సత్యనారాయణ, తులసీదాస్ పాల్గొన్నారు. **- జియాగూడ, డిసెంబర్ 25**

అభివృద్ధి పనులకు శ్రీకారం

అహ్మద్‌నగర్ డివిజన్‌లోని తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులను నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్, ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి సర్పరాజ్ సిద్ధిఖీతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు అభివృద్ధిని అందించడానికి అధికారులతో కలిసి కృషి చేస్తున్నామన్నారు.

- మెహిదీపట్నం, డిసెంబర్ 25

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT : AT HYDERABAD
O.S. No. 4909 OF 2023

Between:
Pyarasani Laxmi and Others ...Plaintiffs
AND
The Thasildhar, Charminar Mandal and **All Concerned** ...Defendants

NOTICE

To,
ALL CONCERNED

Take notice that the above plaintiffs filed a suit for declaration of legal heirs of deseased late Pyarasani Srinivas who expired living behind the above plaintiffs 1. Pyarasani Laxmi (wife), 2. Pyarasani Chandrakanth (Son), 3. Pyarasani Aparna (First Daughter) and 4. Pyarasani Sriranjani (Second Daughter) and filed the above suit before the Hon'ble Court. The Hon'ble Court ordered to send the summons to the dependents through paper publication. As per the order of the Hon'ble Court the case is posted **29-12-2023** for any objections and claims in respect of issuance of Legal Heir Certificate by any person or persons. The Hon'ble Court order to notice through paper publication to the defendants of the above to appear on **29-12-2023** for any objections or claims if fail to present on that date, the Hon'ble Court pass orders on merits.

(By order of the Hon'ble Court)
Sd/- Kona Mounika, Gaddam Venkatesh, P. Mahesh, Advocates,
Off: 12-2-822/1/5/3A, 1st Floor, Sri Raghavendra Complex, Opp Pillar No.21, Mehedipatnam, Hyd-500028
COUNSEL FOR PLAINTIFFS

క్రీస్తు సందేశం.. మార్గదర్శకం

గుడిమల్కాపూర్ అల్లూరి సీతారామరాజునగర్‌లోని లివింగ్ ప్రేయర్ హౌస్ చర్చిలో కేక్ తినిపిస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్

నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నం గుడిమల్కాపూర్‌లోని మెథడిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న నాయకులు మహ్మద్ ఫెరోజ్‌ఖాన్, జాన్ కెన్నెడి

- మెహిదీపట్నం, డిసెంబర్ 25

అబిడ్స్/ సుల్తాన్‌బజార్/మెహిదీపట్నం / చాంద్రాయణ గుట్ట , డిసెంబర్ 25 : క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. గోషామహల్, చాంద్రాయణ గుట్ట , మెహిదీపట్నం, కార్వాన్‌లో చర్చిలను సుందరంగా తీర్చిదిద్దారు. అబిడ్స్‌లోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ షాజన్ ఆంటోనిని బీఆర్ఎస్ నాయకులు ఎస్. ధన్‌రాజ్ కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌తో కేక్ కట్ చేయించారు. రాంకోఠి లోని సీఎస్ఐ సెంటినరీ వెస్లీ చర్చిలో క్రీస్తు జననం ప్రదర్శన,క్రిస్మస్ ట్రీ ప్రత్యేకంగా అలకరించడంతో అందరూ సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. చర్చి పాస్టర్ రెవరెంట్ టి.భాస్కర్ క్రిస్మస్ సందర్భంగా ప్రార్థలు చేశారు. పాస్టోరేట్ అధ్యక్షుడు బి.ప్రకాశ్, కార్యదర్శి ఎం.రత్నాకర్, సెక్సాటన్ కమలాకర్ పాల్గొన్నారు. గన్‌ఫౌండ్రీలోని సెయింటినరీ మెథడిస్ట్ తెలుగు చర్చి, మెథడిస్ట్ చర్చి, రాక్ చర్చి, అబిడ్స్ సెయింట్ జార్జ్ చర్చిలలో ప్రార్థనలు చేపట్టారు. అన్ని భాషల్లో ప్రార్థనలు నిర్వహించేలా చర్చిల బిషప్‌లు, పాస్టర్‌లు చర్యలు తీసుకున్నారు.

విద్యారంగ వ్యాప్తికి విశేష కృషి

విద్యారంగ వ్యాప్తికి కృషి చేస్తానని అబిడ్స్ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ షాజన్ ఆంటోని అన్నారు. విప్లవాత్మక టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యారంగంలోకి కొన్ని సంవత్సరాలుగా విశిష్ట సేవలందిస్తున్న బ్రదర్ షాజన్ ఆంటోనికి ఎమినెంట్ క్రిస్టియన్ అవార్డును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందించి సన్మానించారు. ఆంథోని మాట్లాడుతూ.. విద్యార్థులకు బాల్యం నుంచే సాంస్కృతిక, సామాజిక సేవపై అవగాహన ఉండాలన్నారు. **- అబిడ్స్, డిసెంబర్ 25**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

పూల్‌బాగ్‌లో చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో గన్‌ఫౌండ్రి కార్పొరేటర్ డాక్టర్ సురే ఓం ప్రకాశ్ భీష్వాతో కలిసి గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి పాటుతునట్లు తెలిపారు.

- అబిడ్స్, డిసెంబర్ 25

ఎగ్జిబిషన్ ప్రారంభానికి సకల ఏర్పాట్లు

అబిడ్స్, డిసెంబర్ 25 : అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను విజయవంతం చేసేందుకు సకల ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షులు వనం సత్యేందర్, కార్యదర్శి బి.హన్మంతరావు, కోశాధికారి ఏనుగుల రాజేందర్, పబ్లిసిటీ కన్వీనర్ జీవీ రంగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎగ్జిబిషన్ మైదానంలోని పబ్లిసిటీ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. జనవరి 1న నుమాయిష్ ప్రారంభమై ఫిబ్రవరి 15 వరకు 46 రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. నుమాయిష్‌ను విజయవంతం చేసేందుకు 32 సబ్ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. 83వ ఎగ్జిబిషన్ సందర్శనకు వచ్చే లక్షలాది మంది సందర్శకులకు అసౌకర్యం కలుగకుండా సొసైటీ పలు విధాల చర్యలు చేపడుతుందని వివరించారు. నుమాయిష్ పబ్లిసిటీ కోసం పలు ప్రధాన మార్గాల్లో హోర్డింగ్‌లు, మెట్రో రైలు ద్వారా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ధీరజ్ జైస్వాల్, మంజిత్‌రెడ్డి, కొత్తపల్లి ప్రేమ్‌కుమార్ రెడ్డి, ఆదిత్య మార్గం పాల్గొన్నారు.

సొసైటీ ఉపాధ్యక్షుడు సత్యేందర్‌ను సన్మానిస్తున్న పబ్లిసిటీ కన్వీనర్ జీవీ రంగారెడ్డి

లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ షాజన్ ఆంటోనికి పుష్పగుచ్ఛం అందించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు **- అబిడ్స్, డిసెంబర్ 25**

లలితాబాగ్ మల్లికార్జుననగర్‌లో సెయింట్ మేరియా హైస్కూల్ ప్రిన్సిపాల్ లలిత ఆధ్వర్యంలో కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు

- చాంద్రాయణగుట్ట, డిసెంబర్ 25

క్రిస్మస్‌ను పురస్కరించుకోని కేశవస్వామినగర్‌లోని క్రీస్ట్ నీస్సీ చర్చిలో వేడుకలు నిర్వహించారు. పాస్టర్ రాజ్‌కుమార్ నేతృత్వంలో వివిధ చర్చిల పాస్టర్లలతో కలిసి కేక్‌కట్ చేశారు.

- జియాగూడ, డిసెంబర్ 25

26 బీసీ కులాలను బీసీ జాబితాలో చేర్చాలి

రవీంద్రభారతి, డిసెంబర్ 25 : తెలంగాణలోని 26 బీసీ కులాలను కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ జాబితాలో చేర్చాలని అఖిల భారత ఓబీసీ హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా న్యాయం చేయాలని రామకృష్ణ కోరారు. సోమవారం కాంగ్రెస్ రాష్ట్ర ఇచ్చార్జిగా నియమితులైన దీపాదాస్ మున్షిని న్యూఢిల్లీలో కలిసి వివరణతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీలు సామాజిక, ఆర్థిక, ఉపాధి, ఉద్యోగ పరిస్థితులపై సమగ్ర పరిశీలనా నివేదికను ఆమెకు అందజేశారు. రాష్ట్రంలో కులగణన జరుగక సమగ్రమైన డేటా అందుబాటులో లేదని వెంటనే చేపట్టి బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. కులగణన చేపట్టాలని కోరుటూ తాను సుప్రీంకోర్టులో దావా వేసినా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు.

వ్యక్తి అదృశ్యం

కార్వాన్, డిసెంబర్ 25 : ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన టప్పాచబుత్రా పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఏఎస్సై యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం.. కార్వాన్‌లోని మహబూబ్ కాలనీకి చెందిన సయ్యద్ మహమూద్‌కు నాలుగేండ్ల క్రితం నజ్మా ఫాతిమాతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. అద్దె ఇంట్లో ఉంటున్న వీరు రెండు నెలల నుంచి అద్దె చెల్లించడం లేదు. ఈ నెల 12న ఇంటి యజమాని అద్దె చెల్లించాలని కోరడంతో డబ్బులు తెస్తానని వెళ్లిన సయ్యద్ మహమూద్ తిరిగి రాలేదు. ఎదురు చూసిన అతడి భార్య ఫాతిమా పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'గో మాత - అద్భుత శక్తి' గ్రంథం ఆవిష్కరణ

రవీంద్రభారతి, డిసెంబర్ 25 : తిరుమల కో – ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పద్మభూషణ్ డాక్టర్ కె.వి.ప్రసాద్‌రెడ్డి సహకారంతో డాక్టర్ నిట్టల్ గోపాలకృష్ణ రచించిన 'గో మాత – అద్భుత శక్తి' గ్రంథాన్ని సోమవారం ముచ్చింతల్‌లోని ఆశ్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన చినజీయర్ స్వామి ఆవిష్కరించారు. తిరుమల గ్రూప్ చైర్మన్ నంగునూరి చంద్రశేఖర్, రచయిత్రి డాక్టర్ భవానిదేవి పాల్గొన్నారు.

సన్మానం

కార్వాన్ ఎమ్మెల్యేగా మూడోసారి గెలుపొందిన కౌసర్ మొహినుద్దీన్‌ను సోమవారం కార్వాన్ యాదవ్ సంఘం అధ్యక్షుడు బోడి అశోక్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో కార్వాన్ కార్పొరేటర్ ఎం.స్వామియాదవ్ పాల్గొన్నారు.

- కార్వాన్, డిసెంబర్ 25